## ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, అన్నమయ్య జిల్లా కృష్ణారావు
- జిల్లాలోని పలు ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

కడప క్రైం, తంబళ్లపల్లె, మార్చి 15, ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించేందుకు ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు



# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

## లంకమల అభయారాణ్యంలో పులులు గణన



సిద్దవటం మార్చి 15,ప్రభాతవార్త: కడప డీఎఫ్ఓ సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్దవటం రేంజ్ లంకమల అభయారాణ్యంలో శుక్రవారం నుంచి జాతీయ పులులు గణన ఫేస్-4 నిర్వహిస్తున్నట్లు సిద్దవటం ఫారెస్ట్ రేంజర్ కళావతి తెలిపారు.సిద్దవటం రేంజ్ లోనే మద్దూరు,కొండూరు, ముత్తుకూరు,పొన్నపల్లి, గొల్లబోడు గొల్లపల్లి ప్రాంతాలలో పులులు ఆచూకీ కోసం మొత్తం 28 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు.ఒక్కొక్క చోట రెండు కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

40 రోజుల పాటు ఈ గణన జరుగుతుందని ఆమె తెలిపారు.

# టిడిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమం

## ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా



మదనపల్లె, మార్చి 15 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే టికెట్టు ఆయనకు ప్రకటించిన తరువాత శుక్రవారం ఉదయం ఆయన నియోజకవర్గంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆయనకు టిడిపి కార్యకర్తలు, నాయకులు రూరల్ మండలంలోని కాశీరావుపేట వద్ద నుంచి భారీగా స్వాగతం పలికారు. తొలుత ఆయన ఆంజినేయస్వామి ఆలయంలో పూజలునిర్వహించి ర్యాలీగా పట్టణంలోనికి ప్రవేశించారు. భారీగా వాహనాలు, బైక్‌ల ద్వారా ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లోవైకాపా ప్రభుత్వానికి బుద్ధిచెప్పి టిడిపిని ఆదరించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. వైకాపా ప్రభుత్వంతో ప్రజలు విసుగు పోయారన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడిగా ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమన్నారు. స్వాగతం కార్యక్రమంలో నాయకులు ఆర్‌జె.వెంకటేష్, ఎస్ఎ.మస్తాన్, నాదేళ్ళ విద్యాసాగర్, పఠాన్‌ఖాదర్‌ఖాన్, ఆర్‌కె.రామక్రిష్ణ, నాదేళ్ళ శివ, నవీన్‌చౌదరి, షంషీర్, రఘుపతినాయుడు, శివప్రసాద్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సునీత చేస్తున్న న్యాయ,ధర్మ పోరాటానికి

# అండగా ఉంటా : వైఎస్ షర్మిల



- అండగా ఉండాల్సిన అన్ననే హంతకులకు రక్షణగా ఉన్నాడు
- చెల్లెళ్ల మీద ఎన్ని అభాండాలు వేసినా తట్టుకున్నాం
- సునీత చేస్తున్న న్యాయ, ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటా
- ఆస్తి కోసం, అంతస్తు కోసం కాదు
- - న్యాయం కోసం జరుగుతున్న పోరాటం

కడప, ప్రభాతవార్తబ్యూరో, మార్చి 15: చెల్లెళ్లకు అండగా ఉండాల్సిన అన్ననే హంతకులకు రక్షణగా ఉన్నాడని, కానీ సునీత చేస్తున్న న్యాయ ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటానని వైఎస్ షర్మిల అన్నారు.కడప కేంద్రంలోని జయరాజ్ గార్డెన్ నందు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా జరిగిన స్మారకోత్సవ, జ్ఞాపకార్థ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాజరు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, తేదేపా, భాజాపా నాయకులు, వివేక అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ వివేకా ఒక మంచి మనిషి అని వివేకాది అద్భుతమైన వ్యక్తిత్వం అని అందరికీ సహాయపడే గుణం వున్న వారని, సునీత నేను కలిసే పెరిగామని, సహాయం అని అడిగితే వెంట పెట్టుకుని మరి తీసుకొని సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉండేవారని అన్నారు. చిన్నాన్న నన్ను ఆఖరిగా కలిసినప్పుడు ఎంపీగా పోటీ చేయాలని అడిగాడని, నేను వద్దు అన్నా వినకుండా నన్ను ఒప్పించుకొని మరి వెళ్ళాడనీ షర్మిల అన్నారు. చిన్నాన్న చనిపోయి ఐదేళ్ళు గడిచిందనీ ఇప్పటికి చిన్నాన్న మరణం నమ్మలేని నిజం అని రాజకీయ విష సర్పాల కోరల్లో చిక్కుకున్నారని అన్నారు. క్రూరాతి క్రూరంగా హత్య చేశారని, దారుణం నరికి చంపారని, వివేకా సమాజంలో పెద్ద మనిషి, వైఎస్ఆర్‌కి ప్రియమైన తమ్ముడు, అలాంటి వ్యక్తి హత్య విషయంలో ఇప్పటికీ న్యాయం జరగలేదనీ, ఈనాటికీ శిక్ష పడలేదని, అంతటి వ్యక్తికే న్యాయం జరగలేదు అంటే సమాజంలో మిగతా వారి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు దోషులను గుర్తించలేదని, చిన్నాన్న హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు అని చెప్పారని, సాక్షి కూడా ఇదే విధంగా కవరేజ్ ఇచ్చింది అని ఇక్కడకు వస్తేగాని అసలు విషయం తెలియలేదు అన్నారు. హత్య ఎవరు చేశారో అప్పుడు తెలియదు, కానీ ఇప్పుడు అన్ని విషయాలు తెలుసు, బంధువులే హత్య చేశారు అని అందరికీ తెలుసు, అందరూ వేలు ఎత్తి వీళ్ళే అని చూపుతున్నా చర్యలు లేకపోగా కేసు ముందడుగు పడలేదన్నారు. అన్న అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణగా ఉన్నాడనీ, అందుకే ఇవ్వాల్టి వరకు చిన్నాన్న విషయంలో న్యాయం జరగలేదన్నారు. వివేకా హత్యతో సునీత, సౌభాగ్యమ్మ ఇద్దరికీ నష్టం జరిగిందని వారికి న్యాయం చేయాల్సింది పోయి సునీత హత్య చేసింది అని చెప్తున్నారన్నారు. మీరు ఒకసారి అద్దం ముందు నిలబడండి మీ మనస్సాక్షి ఏం చెప్తుంది చూడండి అన్నారు. సాక్షిలో పైన వైఎస్ఆర్ ఫోటో కింద సాక్షిలో వివేకా క్యారెక్టర్ మీద నింద చనిపోయే వరకు మీకే సేవ చేశారు, సోషల్ మీడియాలో బెదిరించారు. బూతులు తిట్టారు తోడబుట్టిన చెల్లెల్లు అని చూడకుండా అవమానాలకు గురి చేశారు. అన్నింటికి తట్టుకున్నామన్నారు. సునీత కుటుంబం హత్య చేసి ఉంటే మీరు సునీతను ఎందుకు అరెస్టు చేయలేదు, సునీత కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయలేదు? హత్య ఎవరు చేశారో మీకు తెలుసు అందుకే మీకు అరెస్ట్ చేసే ధైర్యం రాలేదు అన్నారు. సునీతకు చిన్నమ్మకి మాట ఇస్తున్న ఎవరు ఉన్నా లేకున్నా వైఎస్ఆర్ బిడ్డ మీకు అండగా ఉంది, సునీత పోరాటానికి నేను భలం అయి హంతులకు శిక్ష పడాలని చేస్తున్న ధర్మ పోరాటంలో నేను ఒక ఆయుధం అయితా అన్నారు. సునీత వెనుక వైఎస్ షర్మిలా రెడ్డి ఉంది. ఇది ఆస్తి కోసం, అంతస్థుల కోసం కాదు, న్యాయం కోసం న్యాయం జరగాలని కోట్లాడుతున్న బిడ్డ కోసం, చిన్నాన్న ఆత్మశాంతి చేకూరే వరకు ఈ పోరాటం ఆగదన్నారు. ప్రజల అందరూ ఒక నిర్ణయం తీసుకొని, న్యాయం పక్షాన నిలబడాలని ఒక నిర్ణయం తీసుకోవాలని, హత్యా రాజకీయాలను చీ కొట్టాలి అన్నారు. అనంతరం సునీత మాట్లాడుతూ మా అన్న రాష్ట్రంలో అత్యున్నత పదవిలో ఉండి కూడా న్యాయం చేయకపోగా హంతకులకు అండగా నిలిచారని కావున ప్రజలు న్యాయం పక్క నిలవాలన్నారు. అనంతరం తేదేపా పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, బిటెక్ రవి, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డిలు మాట్లాడుతూ సునీతకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంతకు మునుపు వైఎస్ వివేకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపి రామచంద్రరావు, సి.రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, వందల సంఖ్యలో వివేక అభిమానులు, తేదేపా, కాంగ్రెస్, బిజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## వెల్లాల దేవస్థానం హుండీఆదాయం రూ.9లక్షల 73వేలు

రాజుపాళెం, మార్చి15, ప్రభాతవార్త. మండల పరిదిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రీసంజీవరాయ స్వామి,శ్రీచెన్నకే శవస్వామి, శ్రీభీమలింగేశ్వరరస్వామి దేవస్థానం హుండీలెక్కింపు శుక్రవారం పర్యవేక్షణ అధికారి మారుతిప్రసాద్,ఆలయ చేర్మేన్ బుక్కసముద్రం జగదీశ్వరరెడ్డి,ఇ.ఓనరసయ్య లసమక్షంలో నిర్వహించారు.ఈహుండీ లెక్కింపుతో ఆలయంనకు రూ9 లక్షల73వేల227లు ఆదాయం వచ్చినది.ఈకార్యక్రమంలోబాలనాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత-ఎమ్మెల్యే

దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడూ వారి కష్టాలను నెరవేరుస్తూ రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనిమైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో 24లక్షల రూపాయలలో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగేఎర్రబల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా,చేయూత, చేదోడు, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని అన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డిఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి, గుడిపాడు సర్పంచ్ మహబుబ్ బాష, ఎంపీటీసీ శ్రీనివాసుల రెడ్డి, వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి, ఏఈ సుబ్రమణ్యం, వైకాపా నాయకులు తుమ్మల చిన్న, చంద్రశేఖర్ రెడ్డి, గోపిరెడ్డి గురివిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీని దుమ్మెత్తిపోసిన వారికి అభ్యర్థిత్వం ఖరారు చేయడమేంటి

ప్రొద్దుటూరు, మార్చి 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని దుమ్మెత్తి పోసిన వారికి అభ్యర్థిత్వాన్ని ఎలా ఖరారు చేస్తారని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 3లో



## ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం

- కేంద్ర సాయుధ బలగాలతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

4లో






## రాజంపేట, రైల్వేకోడూరు

# అభ్యర్థుల ప్రకటనలో ప్రతిష్టంభన

### తాజాగా ఐవిఆర్ఎస్ సర్వే పొత్తులో ఎవరికి దక్కేనో?

రాజంపేట అర్బన్ మార్చి 15, ప్రభాతవార్త

రాజంపేట ఉమ్మడి అభ్యర్థి ఎంపిక విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం తాజాగా శుక్రవారం మరోసారి ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహించింది. పార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజుకు ఓటు వేస్తారా లేక నోటాకు ఓటు వేస్తారా అనే విషయంపై సర్వే నిర్వహించారు. నేడు కూడా పోటీలో ఉండే మరో అభ్యర్థి పేరుతోనూ సర్వే జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ప్రకటనలో ప్రతిష్టంభన కొనసాగుతున్న విషయ తెలిసిందే. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన రెండవ జాబితాలో రాజంపేట, రైల్వేకోడూరుకు అవకాశం దక్కకపోవడం తెలిసిందే. అటు జనసేన జాబితాలోనూ ఈ రెండు స్థానాలకు సంబంధించి ప్రకటన లేకపోవడంతో విపరీతమైన సస్పెన్స్ కొనసాగుతోంది. బిజెపికి కూడా పొత్తులో భాగంగా రాజంపేట టికెట్ అడిగిన పరిస్థితి నెలకొనడంతో మరింత టెన్సన్ రాజంపేట, రైల్వేకోడూరు స్థానాలను పొత్తులో భాగంగా జనసేన నాయకత్వం చంద్రబాబును కోరింది. రాజంపేటలో ఆ పార్టీకి తగిన బలం లేకపోవడంతో పక్కన పెట్టారనే ప్రారం జరిగింది. వాస్తవంలోనూ గతంలో జనసేనకు సంబంధించి ఓట్లు రాలేదన్న విషయం అక్షర సత్యం. అయితే రైల్వేకోడూరులో మాత్రం గత ఎన్నికల్లో 10వేల ఓట్లు జనసేనకు లభించాయి. జనసేన నాయత్వం రైల్వేకోడూరుపై కన్నేసింది. రాజంపేట టికెట్ ఆశిస్తున్న శ్రీనివాసరాజు, అతికారి క్రిష్ణ, దినేష్ ప్రయత్నించారు. మరోవైపు టిడిపి రెండవ జాబితాలో రాష్ట్రంలోనే ఎక్కువ ఓట్లు లభించిన నియోజకవర్గాంగా చెబితే మదనపల్లె అసెంబ్లీ స్థానాన్ని టిడిపి మైనార్టీ నేత మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషకు ప్రకటించడంతో రైల్వేకోడూరుపై పెద్దఎత్తున జనసేనకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. వాస్తవంగా రైల్వేకోడూరులో ఇన్‌ఛార్జి రూపానందరెడ్డి, మాజీ ఇన్‌చార్జి విశ్వనాథనాయుడుతో పాటు మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయుడు కూడా తమ అభి ంరపాయాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాజంపేట పార్లమెంటులో జనసేనకు ఒక్క సీటు కూడా ప్రకటించలేదు. పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. ఇక మిగిలింది రాజంపేట, రైల్వేకోడూరు మాత్రమే. రాజంపేట అభ్యర్థి ఎంపిక విషయమై బత్యాలతో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. గెలిచే అభ్యర్థికే టికెట్ ఇస్తామని చెప్పారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో విశ్లేషణ చేశారు. టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న జగన్‌మోహన్‌రాజు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలిసుబ్బారెడ్డి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక దశలో రెండవ జాబితాలో రాజంపేట అభ్యర్థి ప్రకటన ఉంటుందని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో పెండింగ్ పెట్టారన్న విషయం తెలిసి అందోళన ఎక్కువైంది. గతంలో రాజంపేట ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించిన గంటా నరహరి పవన్ సమక్షంలో జనసేనలో చేరారు. ఇది కూడా కార్యకర్తల్లో కొంత గందరగోళం నెలకొనేందుకు కారణమైంది. టికెట్ కోసం గంటా నరహరి పార్టీలో చేరారు. ప్రధానంగా మరో మూడు రోజులపాటు రాజంపేట, రైల్వేకోడూరు అభ్యర్థుల ఎంపిక ప్రకటించరనే ప్రచారం జరుగుతోంది. చివరి జాబితాలో ప్రకటించే అవకాశముందని తెలిసింది. జగన్‌మోహన్‌రాజుకు టికెట్ వస్తుందనే ఆశతో ఆయన అనుచరులు బాణా సంచా సామగ్రి సిద్ధం చేసుకున్నారు. రాజంపేట టికెట్ ఎవరికి కేటాయిస్తారన్నది అందరిలో తీవ్ర ఉత్కంఠంగా ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిని రాజంపేట బిజెపి పార్లమెంట్ ఇన్‌చార్జి సాయి లోకేష్ కలిసి రాజంపేట అసెంబ్లీ స్థానానికి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు అసెంబ్లీ రిజర్వు స్థానం, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం బిజెపికి కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. రాజంపేట విషయం ఎంత వరకు పరిగనణలోకి తీసుకుంటారో వేచి చూడాలి.

## ఒలంపియాడ్‌లో బద్వేలు శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

బద్వేలు, మార్చి 15 ప్రభాతవార్త : బద్వేలు శ్రీ చైతన్య విద్యార్థులు ఒలంపియాడ్‌లో తమ ప్రతిభను చాటుకున్నారు. ఐఎన్‌టీఎస్‌ఓలో 1,2,3,4,5 స్థానాలలో ఉత్తీర్ణత సాధించడంతో మొదటి స్థానం సాధించిన వారికి ట్యాబ్, ద్వితీయ స్థానం సాధించిన వారికి స్మార్ట్‌వాచ్, అలాగే తృతీయ స్థానం సాధించిన వారికి స్మార్ట్‌వాచ్, మిగిలిన స్థానాల వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. 386 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనగా 266 మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచి 62 మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించారని ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు. అనంతరం విద్యార్థినిలను, తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ జయశ్రీ ఆద్వర్యంలో సత్కరించారు.

## వైఎస్.వివేకానంద రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు, మార్చి 15 ప్రభాతవార్త : వైఎస్ వివేకానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా బద్వేలు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కార్యక్రమానికి వివేకా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విజయమ్మను వైఎస్ .వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతతో చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించినట్లు సమాచారం.

## ఈదల సావిత్రమ్మ సేవలు మరువలేనివి

**: అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం**

బద్వేలు అర్బన్, మార్చి 15 (ప్రభాతవార్త): అమ్మహెల్పింగ్ హ్యాండ్స్ , కువైట్ వారి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు పరిధిలో ఉన్నటువంటి పలువురు అనాథలకు, అభాగ్యులకు, ప్రజలకు, విద్యానగర్‌కు చెందిన ఈదల నరసింహులు యాదవ్(ఎన్ఆర్ఐ) సతీమణి కీ.శే.ఈదల సావిత్రి 4వ వర్ధంతి పురస్కరించుకుని సుమారు 100 మందికి పైగా రుచికరమైన బిర్యాని బోజనాన్ని పలువురికి వితరణ చేశారు. బ్రతుకుదెరువు కోసం కువైట్‌లో పనిచేసుకున్నటువంటి ఈదల నరసింహులు యాదవ్, వారి భార్య వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి తన మానవత్వాన్ని చాటుకోవడం పట్ల పలువురు నిరుపేదలు నరసింహులు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు. అన్నం పరబ్రహ్మస్వరూపమని ఆకలిలో ఉన్నవారికి అన్నదానం చేయడం వలన ఎంతోమంది నిరుపేదల కడుపునింపిన వారమవుతామని సంటెయ్య యాదవ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు మృతిచెందిన సావిత్రమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాక్షించి ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజులలో నిరుపేదలకు చేయూతనిచ్చి పలు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

## వాసవి అపార్ట్‌మెంటుకు సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువకు భూమిపూజ



బద్వేలు అర్బన్, మార్చి 15 (ప్రభాతవార్త): 10 సంవత్సరాలుగా వాసవి అపార్ట్‌మెంటులో నెలకొన్న సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ సమస్యకు చెక్‌పడింది. శుక్రవారం వాసవి అపార్ట్‌మెంటు వద్ద రూ.5.70 ప్రత్యేక నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువకు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి టెంకాయ కొట్టి భూమిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. వీరికి బాలాజీ గ్రూప్ ఎండీ కేవి.సుబ్బారావు, అపార్ట్‌మెంటు వాసులు, అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, తుమ్మలపెంట సురేష్‌బాబు, ఎస్‌వి.సుబ్బారావు, చాటకొండు వెంకటసుబ్బయ్య, చింతకుంట క్రిష్ణ, మదుళ్లపల్లె సునీల్‌కుమార్, వల్లంకొండు సత్యనారాయణ, ముచ్చర్ల ప్రవీణ్‌లతో పాటు పలువురు నాయకులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్దే తమ లక్ష్యం పనిచేస్తున్నామని ఇప్పటికి సుమారు రూ.50కోట్ల ప్రత్యేక నిధులు అనేక వార్డులలో సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యిందని ఎన్నికల కో డ్ అనంతరం మున్సిపాలిటీలో నెలకొన్న సీసీరోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి జిల్లాలోనే బద్వేలును ఆదర్శమున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కషిచేస్తామన్నారు. వాసవి అపార్ట్‌మెంటులో గత 10 సంవత్సరాలుగా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో తమ దృష్టికి తేవడం జరిగిందని, వాసవి అపార్ట్‌మెంటుకు నాణ్యత సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు చేపట్టి పట్టణంలో మెరుగైన పారిశుధ్యసేవలందించేందుకుకృషిచేస్తామన్నారు.

## అగ్రహారంలో నెలకొన్న సీసీ రోడ్డు నిర్మాణ సమస్యను పరిష్కరించాలి

**: నంబర్ రాళ్ల ఆధారంగా సీసీ రోడ్డుకు కొలతలు వేసేలా చర్యలు చేపట్టాలి**



బద్వేలు అర్బన్, మార్చి 15 (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు చిన్న అగ్రహారం గ్రామంలో నూతనంగా మంజూరైన 5.3 మీటర్ల సీసీ రోడ్డు పనుల నిర్మాణాన్ని సంబంధిత అధికారులు పూర్తి చేయాలని అగ్రహారం ప్రజలు గవ్వల గురవయ్య, బాలు, జయసింహ, శ్రీనివాసులు , దద్దం వెంకటేశ్వర్లు , వీరారెడ్డి, పార్వతి, సుబ్బరాయుడు, ఈశ్వర్‌రెడ్డి , ధనమ్మ, రమణయ్యతో పాటు పలువురు గ్రామస్థులు కోరారు. ఈ సందర్భంగా శుక్రవరం చిన్న అగ్రహారం గ్రామస్థులు విలేకర్లతో మాట్లాడుతూ చిన్న అగ్రహారం లోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి పెద్ద అగ్రహారం ప్రవేశం వరకు ప్రభుత్వం వారు 5 మీటర్ల సీసీ రోడ్డును మంజూరు చేశారని అయితే రోడ్డుకు ఇరువైపులా ఉన్నవారు 5 మీటర్ల రోడ్డుకు అభ్యంతరం తెలిపడం వలన కాంట్రాక్టర్ తాత్కాలికంగా రోడ్డు పనిని నిలిపేశారు. రోడ్డుకు ఇరువైపులా కొంతమేరకు కొందరు రోడ్డు స్థలాన్ని ఆక్రమణకు గురవడంతో స్థానికులు ఆర్డీవో, తహాశీల్దారు, మున్సిపల్ కమిషనర్‌లకు రోడ్డు సమస్యను పరిష్కరించాలనిఅధికారులకు వినతిపత్రం సమర్పించినా ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుకు ఇరువైపులా హద్దులను కొలతలు వేసి 5 మీటర్ల సీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు . గతంలో 3 మీటర్ల రోడుడ మాత్రమే ఉన్నదని రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనగుణంగా వాహనాలు అధికమయ్యాయని, ప్రబుత్వం 5 మీటర్లకుసీసీరోడ్డుఇచ్చిన విధంగానే రోడ్డు పనుల నిర్మాణాన్ని నాణ్యతగా పూర్తిస్థాయిలో వారు తెలిపారు.

## 17న ప్రొద్దుటూరులో నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమావేశం



ప్రొద్దుటూరు, మార్చి 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలో 17న ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న మైదానంలో ఉదయం 10గంటలకు నూర్ బాషా దూదేకులఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులు నాగూరు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల దస్తగిరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనూర్ బాషా దూదేకుల సమస్యలు వాటి పరిష్కారాల దిశగా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరౌతున్నట్లుతెలిపారు. దూదేకుల నూర్ బాసా కులస్థుల సమస్యలను వారి దృష్టికి తెచ్చేందుకు దూదేకుల సంఘీయులమంతా ఏకమై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం వారితోకలిసి మనంతా విందులో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని నూర్ బాషా దూదేకుల కుల సంఘీయులంతా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోట వీధి రమేష్, కల్లూరుమహమ్మద్ రఫీ. జుటూరు దస్తగిరి, గూడూరు కమాల్ బాష, వాటర్ ప్లాంట్ సుభాన్, అన్నపూర్ చిన్న దస్తగిరి, నడింపల్లి బాష, పగిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని దుమ్మెత్తిపోసిన వారికి అభ్యర్థిత్వం ఖరారు చేయడమేంటి

ప్రొద్దుటూరు, మార్చి 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని దుమ్మెత్తి పోసిన వారికి అభ్యర్థిత్వాన్ని ఎలా ఖరారు చేస్తారని టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారంతన నివాసంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లి లాంటిదని పార్టీని గానీ నాయకులపై కాని వ్యక్తిగత దూషణలుకు తావు లేదన్నారు. ఇలా ఎవరైన చేయదలుచుకుంటే తక్షణమేఇక్కడి నుండి వెళ్లిపోవాలని సూచించారు. ఎమ్మెల్యే రాచమల్లుతో భూముల వ్యాపారం ప్లాట్ల వ్యాపారం చేసినోళ్లకు టికెట్టు ఖరారు చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పార్టీ జుండా మోసిన తనలాంటివారి పరిస్థితి అధిష్టానం గుర్తించాలని వాపోయారు. పార్టీని ఇష్టమొచ్చిన రీతిలో తిట్టి పోసిన అలాంటి వాల్లకు టికెట్ ఇస్తారా అని నా కళ్లల్లో నీల్లు వస్తున్నాయని వాపోయారు. నాకు పదవులు వద్దు ప్రొద్దుటూరులో తెలుగుదేశం

పార్టీ జెండాను నిలబెట్టడమే నా నినాదం అని స్పష్టం చేశారు. నేను నమ్మినోల్లు నాకు మోసం చేయొచ్చు గాని నన్ను నమ్మినోళ్లను నేను మోసం చేయనని గధ్ధర స్వరంతో పేర్కొన్నారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీ జెండామోసిన వారిలోఎవరికి సీటు ఇచ్చినా తానే 20కోట్లు డబ్బులు ఇచ్చి ఇంటింటికి తిరగి ఓట్లు అడిగే వాడినని, కానీ రాచమల్లు కోవర్టుకే టిడిపి టికెట్ అంటే శివాలయం సెంటర్‌లో పార్టీ జెండా పట్టుకొని ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుంటానన్నారు.



## లోక్ అదాలత్‌తో ఎక్కువ కేసులు పరిష్కారం కావాలి

**- ఇన్‌ఛార్జి జడ్జీ ఐ.ప్రవీణ్‌కుమార్**



తంబళ్లపల్లె, మార్చి 15, ప్రభాతవార్త: తంబల్లపల్లె జేసీజే కోర్టులో శనివారం నిర్వహించబోయే లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి ఐ.ప్రవీణ్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక జేసీజే కోర్టులో న్యాయమూర్తి ఆధ్వర్యంలో తంబళ్లపల్లె, పెద్దమండెం, ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం మండలాల పోలీసు మరియు సెబ్ సిబ్బంది, న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు జరిగే ఉపయోగాలను వారు ఉపదేశించి ఈ లోక్ అదాలత్ ద్వారా సులువుగా కేసులు పరిష్కారం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకొని ఎలా చైతన్య పరచాలని కోరారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్లాలదేవస్థానం హుండీ ఆదాయం రూ.9లక్షల73వేలు



రాజుపాళెం, మార్చి15, ప్రభాతవార్త. మండల పరిదిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రీ స ం జీ వ రా య స్వామి,శ్రీచెన్నకే శవస్వామి, శ్రీభీమలింగేశ్వరరస్వామి దేవస్థానం హుండీలెక్కింపు శుక్రవారం పర్యవేక్షణ అధికారి మారుతిప్రసాద్,ఆలయ చేర్మేన్ బుక్కసముద్రం జగదీశ్వరరెడ్డి,ఇ.ఓనరసయ్యలసమక్షంలో నిర్వహిం చారు.ఈహుండీ లెక్కింపు తో ఆలయంనకు రూ9 లక్షల73వేల227లు ఆదాయం వచ్చినది.ఈకార్యక్ర మంలోబాలనాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయతకు ప్రతీక ఇఫ్తార్ విందు

**- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**



రాయచోటి, మార్చి 15, ప్రభాత వార్త : సోదరభావంతో కూడిన ఆత్మీయతకు ఇఫ్తార్ విందు ప్రతీక అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని సుండుపల్లె బైపాస రోడ్డులో ఉండే సల్లావుద్దీన్ మజీద్‌లో మాజీ కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ మైనార్టీ నాయకులు సలావుద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, అలాగే రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని మనుషులంతా సోదరభావంతో ఉండాలన్నారు. ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ముస్లీం సోదరులు రంజాన్ మాసంలో ఎంతో భక్తిశ్రద్దలతో కఠిన ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లీం సోదరులందరూ ఆనందంగా ఉండాలని అల్లా ఆశిస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర సెక్రెటరీ ప్రధాన కార్యదర్శి సగీర్, ఖాదర్‌బాషా, హర్షద్ పఠాన్ బాష, మసూద్ ఇంతియాజ్, సల్లు మసీదు పెద్దలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొర్రపాడు ఆర్బికేలో పంట నమోదు ధ్రువీకరణ పత్రాల పంపిణి

**ప్రతి రైతుకు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను అందిస్తాం-ఏఓ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**



ముద్దనూరు, మార్చి 15, ప్రభాతవార్త: ముద్దనూరు మండలంలోని కొర్రపాడు ఆర్బికెలో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట ధ్రువీకరణ పత్రాలను పంపిణి చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను పొంది భధ్రపరచుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు వి.భాస్కర్ రెడ్డి, మూలారెడ్డి తదితర గ్రామ రైతులు, ఆర్బికే సిబ్బంది రాధా, గ్రామ నౌకర్లు పాల్గొన్నారు.

## ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



ముద్దనూరు, మార్చి 15, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎలాంటి ప్రలోభాలు, భయానికి లోను కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ ఆదేశాల మేరకు శుక్రవారం ముద్దనూరు పట్టణం నందు సీఐ దస్తగిరి కేంద్ర సాయుధ బలగాలు, కమాండర్లతో కవాతు నిర్వహించారు. గ్రామస్తులతో సీఐ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లాపోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తోందని ఎవ్వరి ప్రలోభాలు, బెదిరింపులకు భయపడవద్దని పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రలోభాలు, బెదిరింపులకు ఎవరైన చేసినట్లయితే పోలీసులకు సమాచారంఇవ్వాలని సూచించారు. ఎవరైన నిబంధనలు ఉల్లంఘించి ఏవైనా గొడవలకు, ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండలంలో ప్రజలు, గ్రామస్థులందరూ స్వేచ్ఛ వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ నాగేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నా ఆరోగ్య సురక్ష పేదలకు వరం-డీఎంహెచ్ఓ



చాపాడు, మార్చి 15, ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం లాంటిదని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే.నాగరాజు తెలిపారు.శుక్రవారం మండలంలోని ఎన్.ఓబాయిపల్లె సచివాలయం పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో కార్యక్రమానికి ఆయన హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా పలు రకాలపరీక్షలతో పాటు మందులు పంపిణి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్స్ మధు, సాహుల్ రోగులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేస్, అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి, ఎపిడమాలజిస్ట్ ఖాజామొహిద్దీన్, ఎంపీడీఓమహబుబ్‌బీ,ఈఓపీఆర్డి రాధాకృష్ణవేణి, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, సూపర్‌వైజర్ సరస్వతి, బాబురెడ్డి,పంచాయతీ కార్యదర్శి కే.శ్రీనివాసుల రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చాపాడు, మార్చి 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగులపల్లె గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మదూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లె ఓబన్న(23) అనే యువకుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మదూరుగ్రామానికి చెందిన మృతుడు శెట్టిపల్లె ఓబన్నతో పాటు చిన్న వరదాయ పల్లెకు చెందిన తాటిగంగ సురేంద్ర అనే ఇరువురు యువకులు ప్రొద్దుటూరు నుండి మైదుకూరుకు వెలుతున్న క్రమంలో నాగులపల్లె వద్ద రోడ్డు ప్రమాదంసంభవించింది. స్థానికులు ఘటన జరిగిన వెంటనే 108అంబులెన్సుకు సమాచారం ఇచ్చి ఆసుపత్రికి తరలించగా మృతుడు శెట్టిపల్లె ఓబన్నను మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు నుండి కడపకు తీసుకువెలుతుండగామార్గ మధ్యలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మరో యువకుడు ప్రొద్దుటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జరిగిన సంఘటనపై చాపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటర్లకా..విధ్యార్థులకా అవగాహన సదస్సు

ఖాజీపేట, మార్చి 15, ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎంతో పకడ్బందీగా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తుంటే అందుకు విరు ద్ధంగా మండల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెలితేఖాజీపేట ఉర్దూ పాఠశాలలో 194, 195, 196, 197 బూతులు ఏర్పాటుచేయగా అందులో 2019లో 60శాతం కన్నా తక్కువ పోల్ కావడంతో ఎన్నికల కమీషన్ ఓటర్లకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలనిసూచించడంతో శుక్రవారం ఉర్దూ పాఠశాలలో ఓటర్లు లేకుండా అధికారులు విధ్యార్థులను ఏర్పాటుచేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటర్లు మాత్రం చైతన్యపరచడం అంటే ఇదేనా నాలుగు బూతులకు సంబంధించిఓటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైన ఉన్నతాధికారులు స్పందించి నిజమైన ఓటర్లను చైతన్యం పరచాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## వైభవంగా శ్రీ పట్టాభి రామచంద్రస్వామి దేవస్థానం వార్షికోత్సవం

బద్వేల్ అర్బన్ మార్చి 15 ప్రభాత వార్త : శ్రీ పట్టాభి రామచంద్ర స్వామి దేవస్థానంద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నంది పల్లె గ్రామంలో అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణం వేదమంత్రాలతో పండితులు మరియుగ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు, తదనంతరం అంగరంగ వైభవంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రచనాల మధ్య నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం నందిపల్లి గ్రామ పెద్దలు నిర్వహించారు.మరియు ఓల్డ్ కేటగిరీ కింద ఎడ్లు బండలాగుడుపందాలు నిర్వహించారు.ఈ పోటీలలోప్రథమ బహుమతి 40 వేల రూపాయలను మైదుకూరు మండలం పోతిరెడ్డి పల్లె మూల ప్రసాద్ రెడ్డి ఎద్దులు కైవసం చేసుకున్నాయి.ద్వితీయ బహుమతిగా 30 వేల రూపాయలను గొలుసులవారిపల్లె పామిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎడ్లు గెలుచుకున్నాయి అదేవిధంగా తృతీయ ,నాల్గవ ,ఐదవ మరియు పాల్గొన్న ప్రతి ఎడ్ల కాడికి బహుమతులను నందిపల్లి గ్రామ పెద్దలు బహుకరించారు, స్వామివారి వార్షికోత్సవంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టిసారించాలి



బద్వేలు , మార్చి 15 (ప్రభాతవార్త): జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలీసు అధికారులు స్పందించి ఎలాంటి అసాంఘీక కార్యరకమాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సిద్దార్ద్ కౌశల్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రెండవ దశ వర్క్‌షాపు (శిక్షణా కార్యక్రమం) నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలపై ప్రత్యేక దష్టిసారించాలన్నారు. అలాగే గత ఎన్నికలలో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నగదు , మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టేవారిపై చర్యలు చేపట్టారు. ఈ కార్య క్రమంలో మైదుకూరు డిఎస్పీ వెంకటేష్, సీఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలను కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా



కడప కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త: కాంగ్రెస్ ఏ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలకు మాజీ డిప్యూటీ మేయర్ బి.ఆరీఫుల్లా కడప ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం పలికారు. అనంతరం కడప జయరాజ్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి వైఎస్.వివేకా వర్ధంతి సభలో పాల్గొన్నారు. వైఎస్.షర్మిలతో కలిసి ఆయన వివేకానందరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సంర్భంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. రాష్ట్రాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అలాగే టీడీపీ, జనసేన, బీజేపీ, కూటమిని ప్రజలు ఏమాత్రం నమ్మరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని జోష్యం చెప్పారు.

## రాష్ట్రష ప్రభుత్వం పెన్షనర్ల సంఘం రాష్ట్రష ఉపాధ్యక్షుడుగా పసుపులేటి శ్రీనివాస్ ఏకగ్రీవం



కడప కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సమావేశం గుంటూరులో జరిగింది. ఈ సమావేశంలో నన్ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ పదవి రావడానికి కృషి చేసిన ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కె.వి.శివారెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ పురుషోత్తం నాయుడుకు, కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, జిల్లా పెన్షనర్ల అధ్యక్షులు చెన్నారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పసుపులేటి శ్రీనివాస్ తెలిపారు. నా మీద నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవి ఇచ్చినందుకు పెన్షనర్లకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## కేంద్రంలో బీజేపీ, రాష్ట్రషంలో కూటమి ఏర్పాటు చేస్తుంది



కడప కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త: కేంద్రంలో బీజేపీ సర్కార్ ఏర్పడుతుందని జిల్లా బీజేపీ అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని జోష్యం చెప్పారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల కార్యాచరణలో భాగంగా శుక్రవారం కడప నగరంలోని బబీజేపీ లోక్ సభ ఎన్నికల కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కడప పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకట సుబ్బారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, అసెంబ్లీ కన్వీనర్లు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కా ఫౌండేషన్ ద్వారా రూ.20వేలు ఆర్థిక సాయం



ఓబులవారిపల్లె, మార్చి 15, ప్రభాతవార్త: ఓబులవారిపలెన్ల మండలం మంగళంపల్లి గ్రామం హరిజనవాడకు చెందిన కోనేటి శాంతి కుమారుడు 5 సంవత్సరాల నిఖిల్‌కు అనారోగ్యం కారణంగా సహాయం కోరగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మీ రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, లక్ష్మీదేవి, రమాదేవి, వెంకటయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్..- వైసీపీని వీడి తెదేపాలో చేరిన 50 కుటుంబాలు

**- వైసీపీ అరాచక పాలనను అంతమొందించాలి**



సంబేపల్లె, మార్చి 15, ప్రభాతవార్త: సంబేపల్లె మండలం నారాయణరెడ్డి గారిపల్లె గ్రామం కొండవాండ్లపల్లెలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో మాజీ ఎంపీటీసీ రెడ్డన్న ఆధ్వర్యంలో కొండవాండ్లపల్లెకు చెందిన 50 కుటుంబాలు వైసీపీని వీడి తెదేపాలో చేరారు. వారిని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సహదేవరెడ్డి శ్రీనివాసులు, టైలర్ రెడ్డన్న, రఘునాథ, మౌలా, ఈట రెడ్డి, బీజేపీ రేపన శివప్రసాద్, మేస్త్రీ రమణ, చంద్రకళ, రాధా మరియు బీసీ నాయకులు గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డ్వామా పిడి యదుభూషన్ రెడ్డి

ఖాజీపేట, మార్చి 15, ప్రభాతవార్త: వేసవికాలంలో ఉపాధి పనిచేస్తున్న ఉపాధి కూలీల ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ పథక సంచాలకులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ డాక్టర్ పి.యధుభూషన్‌రెడ్డి ఉపాధి కూలీలకు సూచించారు. శుక్రవారం డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి మరియు మైదుకూరు క్లస్టర్ ఏపీడి జుబేదా ఖాజీపేట ఉపాధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధి హామి సిబ్బంది పనులపై సమీక్షించడంజరిగింది. అలాగే కూనవారిపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించి క్షేత్రస్థాయిలో ఉపాధి పనులయినటువంటి నలుగురు రైతులకు సంబంధించిన పండ్ల తోటల పెంపకం తనిఖీ చేసి రైతులతో మాట్లాడి పంట దిగుబడుల

గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పంట కాలువ పూడిక తీత పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. అనంతరం ఈ వేసవి కాలంలో వడగాల్పుల వల్ల ఉపాధి కూలీలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండాతగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల ఏపీఓ చంద్రశేఖర్, జేఈ రాధాకుమారి, సుబ్బారావు, గురుబాబు, ఓబన్న, శివ, సుబ్రమణ్యం, ఎఫ్ఏ సాంబశివారెడ్డి,ఓబులయ్య, మౌనిక, చంద్రయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## కాన్షిరామ్ ఆశయాలను కొనసాగిద్దాం



దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త: బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు కాన్షిరామ్ ఆశయాలను కొనసాగిద్దాం అని ఆయన 90వ జయంతి వేడుకలను దువ్వూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షుడు జయరాం మాట్లాడుతూ 1984లో బహుజనులకు రాజ్యాధికారం కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి బహజన్ సమాజ్ పార్టీని ప్రారంభించారని పేర్కొన్నారు.కాన్షిరామ్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు అయి బహుజనులకు ప్రభుత్వం ద్వారా అనేక ప్రయోజనాలు కలిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ గెలపుకోసం కలిసి పనిచేయాలి

### టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అందరం కలిసి ముందుకు వెళ్తామని టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోనిఅన్నా క్యాంటీన్ ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన మాట్లాడుతూ త్వరలో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కలుస్తామని, పార్టీలో ఉన్న ప్రతిఒక్కరికి న్యాయం జరగాలని, అందరినీ సమానంగా చూడాలని కోరుతామని వివరించారు. ఖచ్చితంగా ఈ విశయంపై చంద్రబాబు నాయుడుతో కొట్లాడైన హామీ తీసుకుంటామని, ఎవరూ అధైర్యపడవద్దని, ఎవరూబాధపడొద్దని వచ్చేది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అందరం కలిసి ముందుకు వెల్దామని పిలుపునిచ్చారు.

తామంతా టిడిపి టికెట్‌ను ఆశించామని, తమకు టికెట్ రాలేదని బాధ ఉన్న పార్టీకోసం అందరం పనిచేస్తామని తెలిపారు. ప్రొద్దుటూరులో టిడిపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా అందరం కలిసి ముందుకు వెల్తామన్నారు. ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కూడ అందరిని కలుపుకొని పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహకకార్యదర్శి వీఎస్ ముక్తియార్, టిడిపి మాజీ పట్టణాధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, రాజుపాళెం మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, తెలుగుయువత నాయకులు నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు,నాయకులు భాస్కర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌటపల్లిలో 100కుటుంబాలు వరద సమక్షంలో టిడిపిలో చేరిక



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త: ప్రొద్దుటూరులో రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని చౌటపల్లి గ్రామంలోప్రొద్దుటూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో చౌటపల్లి మాజీ సర్పంచ్ మార్తల ఈశ్వరమ్మ లక్ష్మిరెడ్డి, 100కుటుంబాలో వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా ప్రొద్దుటూరు మండలపరిధిలో ఉన్నటువంటి చౌటపల్లె గ్రామ మాజీ సర్పంచ్ మార్తల ఈశ్వరమ్మ, లక్ష్మిరెడ్డి వారి కుటుంబసభ్యులు, స్థానిక 200మంది గ్రామ ప్రజలను ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి, నాయకులు కొండారెడ్డి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సర్పంచ్ ఈశ్వరమ్మ, లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా వరదరాజుల రెడ్డికి రావడం ప్రొద్దుటూరు ప్రజల స్వేచ్ఛభావానికి పూర్వవైభవం రావడానికి సూచికమని వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ మరో 40రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో టిడిపి అధిష్టానం ప్రొద్దుటూరు అభ్యర్థిగా తనను నియమించిందని, సర్వేలో అధిక శాతం ప్రజలు తననుకోరుకోవడం ఆనందకరమన్నారు. రానున్న ఎన్నికల్లో తన విజయం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చులపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు,స్థానిక నాయకులు రమణారెడ్డి, మధుసూధన్ రెడ్డి, బచ్చు నాగార్జున రెడ్డి, అంజి, చౌడయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




## శివాలయంలో సోమవారం మృత్యుం జయహోమం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 15, ప్రభాతవార్త: స్థానిక అగస్తేశ్వర ఆలయంలో సోమవారం ఆరుధ్ర నక్షత్రం సందర్భంగా మృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఈఓ అండ్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజి తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని సూచించారు. హోమంలో పాల్గొనదలచిన వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.







## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం



కమలాపురం, మార్చి 15, ప్రభాతవార్త: కమలాపురం మండలంలోని కోగటం మరియు సంబటూరు గ్రామంలో శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై హృషికేశ్వర్‌రెడ్డి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కమలాపురం నియోజకవర్గంలోని అన్ని సమస్యాత్మక గ్రామల్లో ఫ్యాక్షన్ గ్రామల్లో ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటును వినియోగించుకునేందుకు వారిలో మనో ధైర్యాన్ని నింపేందుకు కేంద్ర బలగాలైన సహస్త్ర సీమ బల్ బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## చురుగ్గా పాల్గొన్న పుత్తా తనయుడు కృష్ణచైతన్యరెడ్డి



కమలాపురం, మార్చి 15, ప్రభాతవార్త: టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తనయుడు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన బీటెక్ పూర్తి చేసి తండ్రికి తగ్గ తనయుడుగా రాజకీయాల్లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా యువతలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా పుత్తా కృష్ణచైతన్యరెడ్డి కొనసాగుతున్నారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా శ్రేణులను ముందుండి నడిపిస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు.

## బాడీఫ్రీజర్ పంపిణీ



కమలాపురం, మార్చి 15, ప్రభాతవార్త: కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ వారికి కడప విద్యుత్తు ఉద్యోగుల సామాజిక సేవా సంఘం అధ్యక్షుడు నాగరాజు సహకారంతో కడప జిల్లా ఎస్ఈ రమణ శ్రీనివాసులురెడ్డి శివభాస్కర్‌రెడ్డి సేవా సంఘం ట్రెజరర్ రఘు ఏఈ విద్యుత్తు సహోద్యోగుల చేతఉుల మీదుగా బాడీ ఫ్రీజర్ అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా వారి కుటుంబ సభ్యులు మరణించినా వారి యొక్క పార్థివదేహం బాడీ ఫ్రీజర్‌లో పెట్టుకొనేందుకు ఉపయోగించుకోవచ్చన్నారు. బాడీఫ్రీజర్ కావాల్సిన వారు జూటూరు విజయ్‌కుమార్ 9160531138, 9440268338, శ్రీలం శ్రీనివాసులు 8142333326, శ్రీకాంత్‌రెడ్డి 8317650244 నంబర్లను సంప్రదించాలన్నారు.

## కొండంత అండగా సీఎం సహాయ నిధి..

### - రూ.16.40లక్షలు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



రాయచోటి గ్రామీణ, మార్చి 15, ప్రభాతవార్త: బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలబడుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని వైఎస్‌ఆర్‌సీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 7 మంది లబ్ధిదారులకు రూ.16.40లక్షలు విలువ చేసే చెక్కులను శ్రీకాంత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన వారికి ఆ ఇంటి పెద్ద కొడుకుగా సీఎం జగన్ కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.

## జగనన్న పాలనలో మీకు మేలుజరిగింటే ఫ్యాన్‌కు ఓటేయండి



రాజుపాళెం,మారి 15,ప్రభాతవార్త

జగనన్న పరిపాలనలో మీకు,మీకుటుంబ ఒనకు మేలు జరిగింటేనే రాబోవు ఎన్నికల లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి మళ్ళీ ముఖ్య మంత్రిగా జగనన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఓటర్లను కోరారు.మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శుక్రవారం వైసిపి నాయకులు దొంతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ఆద్వర్యంలో వైసిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅథిధులగా రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి,యువనాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు పాల్గొని రాచమల్లు శివప్రసాదరెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిపించాలని,వైయస్ఆర్ కుటుంబంను,జగనన్నను ప్రేమించే మనందరిపైన భాధ్యత ఉన్నదని తెలిపారు.గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి,ఆయన స్నేహితుడు దొంతిరెడ్డి నారాయణరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో రంగారెడ్డి,కాటిగారి ప్రతాపరెడ్డి,నాగశేఖరరెడ్డి, సుబ్బారెడ్డి,మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి,రాజారాంరెడ్డి,వెంకటరెడ్డి, జగదీశ్వరరెడ్డి,బలరామిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,శ్రీనివాసులరెడ్డి,గౌతంరెడ్డి,కొట్టాల రంగారెడ్డి,శివ,శివశంకర్‌రెడ్డి, తదితరలు పాల్గోన్నారు. ,

## రక్తహీనత పరీక్షలు మాన్యువల్‌గా నిర్వహించండి: డీఎంహెచ్‌ఓ డా.కొండయ్య



గాలివీడు, మార్చి 15(ప్రభాతవార్త): రక్తహీనత పరీక్షలు డిజిటల్ మీటర్ పద్ధతిలో కాకుండా మాన్యువల్‌గా నిర్వహించాలని డీఎంహెచ్‌ఓ డా.కొండయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని గరుగుపల్లి(పందికుంట) సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందజేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై డా.స్రవంతిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సకాలంలో పరీక్షలు నిర్వహించి ఎమందులు పంపిణీ చేయాలన్నారు. ఈ శిబిరంలో దాదాపు 250 మంది రోగులకు పరీక్షలు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.స్రవంతిరెడ్డి, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం

### - కేంద్ర సాయుధ బలగాలతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

జమ్మలమడుగు, మార్చి 15, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జమ్మలమడుగు కేటాయించిన కేంద్ర సాయుధ బలగాలతో శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ సమావేశమై వారికి దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఎన్నికలు ముగిసి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు నిర్వహించాలల్సిన విధులను గురించి జమ్మలమడుగు పాలిటెక్నిక్ కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక అతి సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎటువంటి గొడవలకు అల్లర్లకు తావు లేకుండా ప్రజలు వారి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. అంతే కాకుండా గత ఎన్నికల్లో ఎన్నికల సమయంలో ఏర్పడిన అల్లర్లు, గొడవలను దృష్టిలో ఉంచుకొని సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్, ప్రొబేషనరీ, డీఎస్పీ శ్రీకాంత్, జమ్మలమడుగు అర్బన్ సీఐ కరుణాకర్, కేంద్ర బలగాల ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ జితేంద్రకుమార్, జమ్మలమడుగు ఎస్సై కె.సుబ్బారావు, పోలీసు కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.



## అభ్యర్థి ఎవరైనా గెలుపునకు కృషిచేయాలి

### :బద్వేలు స్థానం టీడీపీకే కేటాయించాలని చంద్రబాబును కోరాం

బద్వేలు, మార్చి 15 ప్రభాతవార్త : బద్వేలు స్థానం టీడీపీకి కేటాయించాలని టీడీపీ పార్టీ అధ్యక్షులు చంద్ర బాబును కోరినట్లు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పార్టీఅధ్యక్షులు, బూత్ కన్వీనర్‌లు, నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బద్వేలు టీడీపీ అభ్యర్థిగా రోశన్న అనుకుని ఇన్ని రోజులు నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారని నేడు బద్వేలు స్థానం బీజేపీకి కేటాయిస్తున్నారనే విషయంపై చంద్రబాబుతో చర్చించడం జరిగిందన్నారు. ఎవరినీ అభ్యర్థిగా నిలబెట్టినా టీడీపి గెలుపుకు , చంద్రబాబును అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేయాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. మండల పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్లు అయోమయానికి గురికావద్దని మీకు అండగా మేముంటామని, ప్రతి ఒక్కరూ వైసీపీని దించేందుకు నడుం బిగించి ముందుకు సాగాలన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు, ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ బద్వేలు టీడీపీ అభ్యర్థిగా రోశన్నను ప్రకటించేందుకు విజయమ్మ, యువనేత రితేష్ తీవ్రంగా కృషిచేస్తున్నారని, ఎవరూ అధైర్య పడవద్దని సమిష్టిగా పనిచేసి గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే అభ్యర్థి మార్పు జరిగినా విజయమ్మ రితేష్‌రెడ్డి నాయకత్వంలో కలిసికట్టుగా అభ్యర్థి గెలుపునకు పనిచేసి టీడీపీ బద్వేలులో పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేయాలని తీర్మాణం చేయడం జరిగిందన్నారు. అనివార్య కారణాల వలన మార్పులు చేర్పులు జరిగాక ఈ స్థానాన్ని ఎట్టి పరిస్తితులలో వైసీపీకి దక్కకుండా చేసేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రెండు రోజులలో అభ్యర్థుల జాబితా విడుదలవుతుందని, జరుగుతున్న పరిణామాలపై కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని గత కొద్దిరోజులుగా ఏవిధమైన ఉత్సాహంతో పనిచేశారో , అదే ఉత్సాహంతో పనిచేయాలని , బద్వేలులో టీడీపికి పునర్వైభవం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగళరెడ్డి,మండలాధ్యక్షులు రవికుమార్, అట్లూరు మండలాధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, గోపవరం మండల అధ్యక్షులు సుధాకర్, మహిళా అధ్యక్షురాలు సుధ, మైనార్టీ నాయకులు బిగ్‌బాష్, హసన్, బాష, షరీఫ్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి



దువ్వూరు, మార్చి 15, ప్రభాతవార్త: సోషల్ మీడియాలో టిడిపి జనసేన వారు చేసిన వికృత చేష్టలకు చనిపోయిన గీతాంజలి చావుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మండల వైకాపా నాయకులు శుక్రవారం కోరారు. ఈ సంధర్భంగా

దువ్వూరులోని వై.జంక్షన్ నుండి స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వారు మాట్లాడుతూ జగనన్నా ద్వారా లబ్ధిపొందిన పథకాలను సంతోషంగా తెలియజేస్తే ఆమె పట్ల టీడీపీజనసేన సోషల్ మీడియా వారు అనేక రకాలుగా వేధించారని, ఆ వేదింపులకు తట్టుకోలేక మృతిచెందిందని పేర్కొన్నారు. వారిని దారుణంగా శిక్షించాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలోమహిళా అధ్యక్షురాలు కానాల విజయ, జేసీఎస్‌కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి, సర్పంచ్‌లు చంద్రాయుడు, రాజగోపాల్ రెడ్డి, కానాల ఓబుల కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శాంతిలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

మండల కేంద్రమైన పులంపేటలోని శివాలయం వీధిలో ఉన్న శ్రీ పర్వత వర్ధిని దేవి సమేత శ్రీ శాంతి లింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా దేవాలయ శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ శాంతి లింగేశ్వర స్వామి హుండీ ఆదాయం సుమారు86649 రూపాయలను లెక్కించినట్లు తెలిపారు దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు బండారు సురేష్ బాబు శ్రీ శివ పార్వతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సోము బాలాజీ బాబు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి సుదీప్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు









